


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 10 మార్చి 2025 10 పేజీలు




# అంగట్లో గాంజా...!



- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నరా, ప్రజల్లో పోలీసులపై చర్చ
- పోలీసు స్టేషన్‌కు వెళ్లితేనె పోలీసు విధులా.... లేకపోతే పట్టించుకోరా!
- ప్రధాన కూడళ్లల్లో కొరవడిన నిఘా...
- సిగరేట్ పేరుతో బానీసలుగా మారుతున్న యువత
- విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు

సూర్య కోరుట్ల ప్రతినిధి
బీ.సతీష్

మత్తు యువతను చిత్తు చేస్తుంది,బంగారు భవిష్యత్తును అందకారంలోకి నెట్టుతుంది,ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులను చేస్తామనుకుంటే గంజాయి మహమ్మారి వలయంలో చిక్కుకున్న యువత భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారుతుంది... ఇందు గలదు, అందు లేదు, ఎందెందు చూసిన అందందు గలదు అన్నాడొ కవి, గంజాయి పేరు వింటేనే ఒకప్పుడు భయపడే జనాలు ఇప్పుడు సిగరెటు దొరికినంత ఈజీగా గంజాయి దొరుకుతుందంటే నమ్ముతారా... అవును నిజమే ఏదేచ్ఛగా విచ్చలవిడిగా పట్టణాల నుండి పల్లెల వరకు గంజాయి రవాణా జరుగుతుంది, అయినప్పటికీ పట్టించుకునే నాధుడే లేక నేటి యువత తప్పుదారి పడుతుంది...

2లో..



### కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్‌గా

## గౌస్ ఆలం ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ ఆదివారం నాడు భాద్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న ఆయన నూతన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు. బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు విచ్చేసిన గౌస్ ఆలం ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా ఉన్న అభిషేక్ మొహంతి ఐపీఎస్ ను పూల మొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ లోని నేరాలు , శాంతి భద్రతల గురించి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేరాల నియంత్రణ పై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, రోడ్డు భద్రత, ఉల్లం ఘనల నివారణ, పట్టణ పోలీసింగ్‌పై దృష్టి సారించడం, పౌర-ఆధారిత పోలీసింగ్ సేవలు , ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కృషి చేస్తామన్నారు. సాంకేతిక (మిగతా 2లో)


## జన్మదిన శుభాకాంక్షలు





### రావుల వర్శిక

ప్రేమతో
మీ...
అమ్మా, నాన్న : శ్రీజ సుధాకర్
అన్నయ్య : అభయ్ శ్రీకర్


### శంకుస్థాపన కోసం ఆరాటం...

## నిర్మాణంలో నిర్లక్ష్యం....!

- టిఆర్‌నగర్‌లో సగం నిర్మించి వదిలేసిన వృద్ధాశ్రమం
- 4 సంవత్సరాలు గడిచినా పూర్తి చేయని అధికారులు





సూర్య జగిత్యాల

జగిత్యాల పట్టణ మున్సిపల్ పరిధిలోని టిఆర్ నగర్‌లో గత ప్రభుత్వ హయాంలో రూ. కోటి నిధులతో వృద్ధాశ్రమ నిర్మాణం కోసం ఆర్బాటంగా శంకుస్థాపన చేశారు. కాని నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఇంతలో ప్రభుత్వం మారింది.. .ఇంకేముంది వృద్ధాశ్రమం నిర్మాణం సగం లోనే నిలిచిపోయింది. పిచ్చి మొక్కలు మొలిచి అసలు అక్కడ వృద్ధాశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని చెప్పడానికి, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా పిచ్చి మొక్కలు తప్ప ఏమి కనిపించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జగిత్యాల పట్టణ పరిధిలోని టిఆర్ నగర్ లో 2021 డిసెంబర్ 27 న అప్పటి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో కలిసి రూ. కోటి నిధులతో వృద్ధాశ్రమ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. అధికారులు, పాలకులు సమన్వయంతో పని చేస్తే గత ప్రభుత్వ హయాంలోనే వృద్ధాశ్రమ నిర్మాణం పూర్తి కావలసింది కాగా పాలకులు అభివృద్ధి పనుల శంకుస్థాపనల సంఖ్య పెంచడం కోసం ఆరాటపడటం తప్పితే పనుల పురోగతిని పట్టించుకోలేదనే విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి. అధికారులు కూడా తమదైన నిర్లక్ష్య దొరణి అవలంభించడం వల్ల వృద్ధాశ్రమం స్లాబు (మిగతా 2లో)

# అంగట్లో గాంజా...!



**సూర్య కోరుట్ల ప్రతినిధి**

**విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు,కొరవడిన పోలీసుల నిఘా**

కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి వేములవాడ రోడు వరకు గంజాయి అమ్మకాల అడ్డాలు రోజురోజుకు పెరుగుతున్నాయి,చిన్నవయసు పిల్లల నుండి పెద్ద చదువులు చదివే పిల్లల వరకు గంజాయికి అలవాటు పడి వారి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు, కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతం ,పాత బస్టాండు ప్రాంతంలోని టీ స్టాల్, పాన్ షాప్ ల్లో గంజాయి దొరుకుతుంది, సిగరెట్, గుట్కాలు కొనుగోలు చేసేందుకు వెళ్లినట్టుగా వెళ్లి గంజాయి కూడా కొనుగోలు చేసి తాగుతున్నారు.ముఖ్యంగా సిగరేట్ లోనే గంజా సేవిస్తున్నారు..

**కొత్త పంథాలో గంజాయి రవాణా.మహారాష్ట్ర నుండి ఆదిలాబాదు జిల్లా ఖానాపూర్ మీదుగా కోరుట్లకు**

గంజాయి మహారాష్ట్ర ప్రాంతం నుండి అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ మీదుగా మెట్పల్లి ,కోరుట్ల ప్రాంతాలకు సరఫరా అవుతుంది, బాధనకుర్తి వద్ద చెక్పోస్ట్ ఉన్నప్పటికీ యదేచ్చగా రవాణా జరుగుతుంది, ద్విచక్ర వాహనాలలో గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది .గంజాయి సరఫరా చేసేందుకు కొందరు కొత్త పంథా తొక్కినట్టు తెలుస్తుంది.బైకు ఎప్పుడైన ఏదైన సమస్య వస్తే దానికి సంబంధించిన రిపేర్ కోసం వినియోగించె బాక్స్,ఫస్ట్ ఆడ్ బాక్స్ లో గంజాయి సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది. చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లు నిర్వహించినా బైకు ట్యాంక్ కవర్ ,ప్రయాణికుడి బ్యాక్ లో చెక్ చేస్తారు,కానీ ఫస్ట్ ఆడ్ బాక్స్ ,రిపేర్ కు సంబందించిన బాక్స్ ను తనిఖీ నిర్వహించరని ఈ రకంగా రవాణా చేస్తున్నట్టు తెలుస్తోంది.

**పట్టణాలను నుండి పల్లెలవరకు....**

కోరుట్ల పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో యువత గంజాయి సేవిస్తున్నారు. ముఖ్యంగా గ్రామ శివారులోని చెట్ల వద్ద అడ్డగా ఏర్పాటు చేసుకొని గుంపులు గుంపులుగా గంజాని గుంజేస్తున్నారు, ఏదైనా శుభకార్యాలు ఉంటే మద్యంతో పాటు గాంజాను సేవించడం వల్ల ఎక్కువ మత్తులో గంటల తరబడి డ్యాన్సులు చేయడం చేస్తున్నారు, గంజాయి మత్తులో ఉన్న యువత విచక్షణ కోల్పోయి తాము ఏం చేస్తున్నామో తెలియలేని పరిస్థితి నెలకొంది.

**గంజాయికి డబ్బులు లేకపోతే- గంజాయి అమ్మకాలు..**

విపరీతంగా గంజాయి కి అలవాటు పడిన యువకులు గంజే కొనేందుకు డబ్బులు లేకపోవడంతో తీసుకొచ్చే వారితో ఒప్పందం కుదుర్చుకొని వారి గంజాయి అమ్మకాలు సాగిస్తున్నారు, దీంతో అమ్మకాలు పెరిగాయి చదివే చదువు, వయసుతో సంబంధం లేకుండా గంజాయి సేవించేవారు రోజురోజుకు పెరుగుతున్నారు. స్కూల్, కళాశాలకు వెళ్తున్నామని చెప్పి బైక్ ల పై తిరుగుతూ గంజాయి సేవించి తిరుగుతున్నారు....

**కత్తులతో దాడిలో గంజాయి ప్రమేయం**

గత నాలుగు రోజుల క్రితం కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో యువకులు కత్తులతో వీరంగం సృష్టించిన విషయం తెలిసిందే, దానికి ప్రధాన కారణం గంజాయి అని భావిస్తున్నారు, ఆ ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని పలుమార్లు వద్దని వారించినప్పటికీ అమ్మకాలు కొనసాగించడం వల్ల గొడవ ముదిరి ముదిరి కత్తులతో దాడి చేసుకునే వరకు వచ్చిందని తెలుస్తుంది. గొడవకు దిగిన యువకుడు తన అసహనాన్ని ప్రదర్శిస్తూ బైకును దగ్ధం చేస్తూ గంజాయి వల్లే గొడవ జరిగిందని చెప్పటం కొసమెరుపు. ఆ ప్రాంతంలో గత సంవత్సర కాలంగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని అనుకుంటున్నారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా పోలీసుల మరింత లోతుగా విచారణ చేపడితే మరిన్నీ కీలకమైన వివరాలు తెలిసే అవకాశముంది.

**కొరవడిన పోలీసుల నిఘా- లైట్ తీసుకుంటున్న యువత....**

సమాజానికి హాని కలిగించే పనులు చేస్తున్నప్పుడు వాటిని అదుపులోకి తీసుకురావాలంటే పోలీసులు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది, అలాంటి తప్పు మరోసారి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చెప్పే ప్రయత్నం చేస్తేనే అది నియంత్రణలోకి వస్తుంది. కానీ ఇంత యదేచ్చగా గంజాయి సేవిస్తున్న ,సరఫరా జరుగుతున్నా... పోలీసులు మాత్రం కఠినంగా వ్యవహరించడం లేదని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, అడపాదడపా గంజాయి సరఫరా చేసే వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ రాత్రి వేళల్లో పెట్రోలింగ్ తిరిగినప్పుడు గుంపులు గుంపులుగా ఉండే ప్రాంతాలను జల్లడబట్టి గంజాయి సేవిస్తున్న వారికి భయం పుట్టిస్తే కొంతమేరకైనా నియంత్రణలోకి వస్తుందని ప్రజలు అనుకుంటున్నారు.

**చిన్న టీ స్టాల్,పాన్ షాప్ లే అడ్డాలు ..**

కోరుట్ల పట్టణంలోని కొన్ని చిన్న టీ స్టాల్ షాపులను అడ్డంగా మార్చుకున్న గంజాయి బ్యాచ్ అక్కడే విక్రయించడం సేవించడం జరుగుతుంది, ఆ షాపుల్లో టీ కోసం వచ్చేవారు తక్కువ సిగరెట్ గంజాయి తాగేందుకు వచ్చేవారు ఎక్కువగా ఉంటారని తెలుస్తోంది, గంటల తరబడి ఆ ప్రాంతంలో ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోరు, పోలీసుల ముఖ్యంగా చీకటి ప్రాంతాల్లో ఉన్న చిన్న టీ స్టాల్ లు,పాన్ షాప్ లపై దృష్టి పెడితే ప్రయోజనం ఉంటుంది..

**పోలీసు స్టేషన్ కు వస్తేనె పోలీసా...చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రాలి!**

కోరుట్ల పట్టణంలోని ముఖ్యమైన అడ్డాలు ఉన్నప్పటికీ పోలీసులు వాహనంలో సైరన్ వేసుకొని వెళ్లడం మినహాయిస్తే స్పాట్ వద్దకు వెళ్లకపోవటంతో గంజాయి సేవించే వారికి భయం లేకుండా పోతుంది. ప్రధాన కూడళ్లో పోలీసులు సరైనట్టు విధులు నిర్వర్తిస్తే గంజాయిని అరికట్టవచ్చు,కానీ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహారించటం వల్ల గంజాయి రవాణా యదేచ్చగా జరుగుతుందనే వాదన వినిపిస్తుంది. ఒక వద్ద గంజాయి కి అడ్డా ఉందని తెలిసి పోలీసులు ఒక్కసారిగా దాడులు నిర్వహిస్తే పెద్ద మొత్తంలో గంజాయి సేవించేవారు దొరుకుతారు, వారికి కౌన్సిలింగ్ ద్వారా గంజాయి వల్ల జరిగే దుష్ప్రభావాల గురించి వివరించి వారిని మంచి మార్గంలో తీసుకువెళ్తే వాళ్లలో మార్పు వస్తుందని స్థానికులు అనుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాయంత్రం 6 గంటల తర్వాత డ్రాప్ లపై కూర్చుండి గంజాయి సేవిస్తున్నారని వారిని అదుపు చేయాలంటే పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వారిపై నిఘా పెంచి వారిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

## శంకుస్థాపన కోసం ఆరాటం... నిర్మాణంలో నిర్లక్ష్యం....!

(మొదటి పేజి తరువాయి)

వేసి మొండి గోడలకే పరిమితం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తున్నా అధికారులు కాని, పాలకులు కాని ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అసంపూర్తిగా ఉన్న వృద్ధాశ్రమ భవనంలో పిచ్చిమొక్కలు పెరిగి విష కీటకాలకు నిలయంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**లబ్దిదారులకు సమాచారం ఇవ్వకుండా స్థలం స్వాధీనం**

వృద్ధాశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని అప్పటి ఎమ్మెల్యే ఎల్ రమణ చొరవతో 2013 లో 7 గురు నిరుపేదలకు అప్పటి ప్రభుత్వం కేటాయించింది. వారు అప్పులు చేసి లక్షలు వెచ్చించి పలు సార్లు ఈ భూమి చదును చేసి, అందులో హద్దు రాళ్లు ఏర్పాటు చేసుకుని ఇండ్ల నిర్మాణం కోసం ప్రయత్నంలో ఉండగానే అప్పటి ప్రభుత్వ హయాంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆ స్థలాన్ని స్వాదీనం చేసుకుని వృద్ధాశ్రమ నిర్మాణం చేయడానికి తలపెట్టగా వృద్ధుల కోసం భవనం నిర్మిస్తే అడ్డుకోవడం సరికాదని ఆ భూమి లబ్దిదారులు మౌనంగా ఉండిపోయారు. అయితే ఆ భవనం సగం లోనే నిలిచిపోయి పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అక్కడ భూములు కోల్పోయిన లబ్దిదారులతో పాటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వృద్ధాశ్రమ నిర్మాణం పూర్తి చేసి వాడుకలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజి తరువాయి)

పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు. కమిషనరేటులోని పోలీసు అధికారుల, సిబ్బంది సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ కమిషనరేట్ లోని ఏసీపీ లు , ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### అనాధ అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన

## టీఎన్జీవోలు, టీ జీవోలు నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక కళాభారతి లో జరిగిన అనాధ అమ్మాయి మౌనిక పూజ –సాయి తేజ వివాహం గౌరవ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ పామేలా సత్పతి ఐఏఎస్ గారి మరియు మానకొండూరు శాసనసభ్యులు గౌరవ శ్రీ కవ్వం పెల్లి సత్యనారాయణ చేతుల మీదుగా స్త్రీ శిశు సంక్షేమ అధికారి సబితా వారి ఉద్యోగుల చేతుల మీదుగా ఘనంగా అనాధ వివాహాన్ని జరిపించారు. ఈ వివాహానికి జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆహ్వానం మేరకు టీఎన్జీవోలు టీ జీవోలు నాలుగో తరగతి ఉద్యోగులు హాజరై వారిని ఆశీర్వదిస్తూ వారికి కట్నంగా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండడానికి తమ వంతు సహాయంగా టీజీవో నాయకులు 54, వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ ద్వారా వారికి అందించారు. అదేవిధంగా టి ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఫర్నిచర్ బెడ్స్ డ్రెస్సింగ్ టేబుల్ బీరువా అందించారు. పెన్షన్ల సంఘం అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ తరపున 15వేల రూపాయలు అదేవిధంగా డీ డీ మార్కెటింగ్ పద్మావతి పదివేల రూపాయలు వారికి అందించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ మహిళా స్త్రీ శిశు సంక్షేమ అధికారి ప్రోత్సాహంతో అనాధ అమ్మాయి మ్యారేజ్ కి హాజరై మేము కూడా భాగస్వాములమై వారికి అండగా ఉండడం మాకు సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ అహర్నిశలు అనుక్షణం ఆరోగ్య మహిళ రక్షణ కోసం వారికి పౌష్టిక ఆహారాన్ని అందించడం కోసం శుక్రవారం సదస్సులు నిర్వహిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేద ప్రజలుకు అందజేస్తూ మహిళా ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుందని గౌరవ జిల్లా కలెక్టర్ బలంగా కోరుకోవడం చాలా ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ అందరి సహకారంతో అనాధ అమ్మాయి పెల్లి పూర్తి బాధ్యతలు తీసుకొని చేయడం ఇది కరీంనగర్ జిల్లాలోని మొదటిసారి జరిగిందని ఇది మా ఉద్యోగులందరికీ ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు టీజీవో జిల్లా కార్యదర్శి అరవింద రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షులు కోట రామస్వామి సర్దార్ హర్విందర్ సింగ్ సుమంత్ రావు మహిళా ఉద్యోగ సంఘ నాయకులు సునీత సరిత సుస్మిత వీణ రాజేశ్వరి మమత రాధిక మౌనిక వైశాలి రాజేశ్వరరావు హస్గర్ కమలాకర్ కర్ణాకర్ శ్రీనివాస్ రామ్మోహన్ రోహిత్ మహేందర్ రెడ్డి కొండాల్ రెడ్డి మొదలగు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## " సూర్య కథనానికి" స్పందన

**సూర్య, వీణవంక**

"ప్రజాధనాన్ని అధికారులు దుర్వినియోగం చేస్తూ వారి ధనాన్ని నీళ్లపాలు చేస్తున్న సంఘటన" అనే శీర్షికన వార్తను శనివారం సూర్య దినపత్రిక ప్రచురించింది. ఈ విషయంపై ఆదివారం ఆర్ అండ్ బి అధికారి సమ్మయ్య, రాజయ్య స్పందించి డ్రైనేజీ కూల్చి వేసిన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా "సూర్య దినపత్రిక" కు తెలియజేశారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల
సోమవారం 10 మార్చి 2025


# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత
### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రాజగోపురం ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి వారిని కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం వారితో కలిసి రాజగోపుర ప్రతిష్ఠలో పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని, స్వామి దీవెన్లతో అందరు సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టె ప్రభాకర్, బీమరాజు కనకరాజు, పత్తిపాక శంకర్, శ్రీనివాస్, బూమయ్య, వెంకటి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కే జీ ఆర్ యూట్యూబర్‌ను సన్మానించిన పర్శ హన్మాండ్లు

**సూర్య గంభీరావుపేట**
కేజిఆర్ యూట్యూబర్ కల్వకుంట్ల గురిందర్ రావును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు గంభీరావుపేట మండలం శ్రీగాద గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం శ్రీగాద గ్రామపంచాయతీ ఆవరణలో పూలమాలలు శాలువాలతో గిరేందర్ రావు ను సన్మానించారు. అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో గిరేందర్ రావు క్రియాశీలంగా ఉండి జైలుకెళ్లినారని అలాగే పుట్టిన ఊరుకు సేవ చేయాలనే తపనతో గ్రామపంచాయతీకి సీసీ కెమెరాలు ఇప్పించినారని అదేవిధంగా కేజిఆర్ యూట్యూబ్ స్థాపించి పత్రికా వార్తలు విశ్లేషణతో పాటు సామాజిక చైతన్యం కలిగించేందుకు తనే పాటలు రాసి పాడుతూ అందరి మన్ననలు పొందినారని పర్శ హన్మాండ్లు అన్నారు.లాభాపేక్షే ధ్యేయంగా కాకుండా సామాజిక స్పృహతో యూట్యూబ్ లో వచ్చే ఆదాయాన్ని ప్రజలకు పంచాలని గిరెందర్ రావు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. గిరేందర్ రావుకు భవిష్యత్తులో మంచి జరగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు పర్శ హన్మాండ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేములకాశాగౌడ్, కల్వకుంట్ల మోహన్ రావు, సుద్దాల గణేష్, పర్శ శ్రీనివాస్, వీణబోయిన దేవయ్య యాదవ్, వేముల శ్రీనివాస్ గౌడ్, బందెల రాజు, బందెల కిషన్, ప్రశాంత్, వెంకటస్వామి, శ్రీకాంత్, స్వామి, నరసింహులు, లక్ష్మణరావు, సుద్దాల రాము, శ్రావణరావు, మహేష్, సత్యం గౌడ్, రాజు గౌడ్, ప్రభాకర్, వంశీ పాల్గొన్నారు.



## నా రాజకీయ జీవితంలో ఎవరిని నేను ఏం అనలేదు
### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థి నాయకుడిగా 2001 నుండి తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తిని, మండే పల్లి గ్రామంలో అక్రమంగా భూమిని ఆక్రమించుకున్నవని అన్నావు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు,తప్పుడు రిజిస్ట్రేషన్‌తో నా జాగ ఆక్రమించుకున్న వారితో కోర్టు పరంగా కొట్లాడుతున్న,మండే పెల్లి గ్రామానికి చెందిన మీ నాయకులను అడుగు నేను కొన్నానా ఆక్రమించుకున్నా అని తెలుస్తుంది, నేను గుండా గురి చేయాలనుకుంటే నువ్వు రోడ్డు మీద తిరుగువు,మీ ఊర్లో పిడిఎస్ రైస్ దందాకు డబ్బులు తీసుకుని అండగా ఉన్నది నువ్వు, మీ కేటీఆర్ చెప్పిండా నన్ను తిట్టమని, ఇంకోసారి కేకే మహేందర్ రెడ్డి గురించి, నా గురించి నోరు జారితే అంబేద్కర్ దగ్గర బట్టలిప్పి గాడిద మీద ఊరేగిస్తాం అని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ళ నరసింహ గౌడ్,మాజీ ఎంపిటిసి బైర్నెని రాము,చుక్క రాజశేఖర్,మునిగల రాజు,భరత్ గౌడ్,జూపల్లి రాజేశ్వరరావు, సుద్దాల శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం
### - మరిమడ్లలో సీసీ రోడ్‌కు భూమి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి


**సూర్య కోనరావుపేట**



బిజెపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు.ఆదివారం కోనరావుపేట మండలం మర్రిమడ్లలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన సీసీ రోడును భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధి,కేంద్ర ప్రభుత్వ తోనే సాధ్యమని ఉపాధిహామీ నిధులతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ, బీజేపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, జిల్లా నాయకులు గోపాడి సురేందర్ రావు, ఉపాధ్యక్షుడు ఎల్ల సుధాకర్, మాజీ ఎంపిటిసి రేణుక, బీజేవైఎం అధ్యక్షుడు జితేందర్, మహిళా మోర్చా అధ్యక్షులు తీగల జయ శ్రీ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు, శేఖర్ పొన్నం మహేష్,బీజేపీ నాయకులు కుమ్మరి దిలీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం
### -మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**



క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో కర్ర శ్రీనివాసరెడ్డి (వీపార్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన యూపీఎల్ -5 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల మధుసూదన్, కంకణాల విజయేందర్ రెడ్డి, బొల్లాడి శ్రీనివాసరెడ్డి, ముక్కెర మల్లేశం, అజయ్, విజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలి

**సూర్య కొత్తపల్లి**



ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ద్వారా కొత్తపెల్లి మండలానికి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు తమ వరి చేనులో వరి నాట్లను చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా నీరు సరైన విధంగా రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిట్కూరి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పడాల శ్యామ్(35) వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండగా శ్యామ్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆది వారం రుద్రంగి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన శ్యామ్ కు మెరుగైన వైద్య చికిత్స అందించాలనే ఉద్దేశ్యంతో బొల్లి కుమార్, మారం గోపి అందించిన 16వేల రూపాయలను శ్యామ్ కుటుంబ సభ్యులకు ఎన్నారై లతో కలిసి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అంద జేశారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దువ్వాక గంగాధర్, గడ్డం స్వామి, రెడ్డి, శ్రీధర్, లింగం, రామకృష్ణ, శంకర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకాలు

**సూర్య కోనరావుపేట**





ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బాలికలు బంగారు పతకా లను సాధించారని కరాటే ఇన్ స్ట్రక్టర్ మంగళగిరి శ్రీనివాస్ తెలిపా రు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో షావెలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ జాతీయ స్థాయి ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో కోనరావుపేట మండలం కనగర్తి, బావుసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన బాలికలు బంగారు పతకాలు సాధించారు. టీమ్ కటా విభాగంలో కనగర్తి పాఠశాలకు చెందిన పల్లవి, శరణ్య, రుచిత, వైష్ణవి, రేష్మ, నిత్య, రచన, నక్షత్ర, వర్షలు బంగారు పతకాలు సాధించగా, ఇండివిజుల్ కటా విభాగంలో బావుసాయిపేటకు చెందిన గంగాదేవి, హర్షిని లు సైతం బంగారు పథకాలు సాధించినట్లు శ్రీనివాస్ తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, చంద్రశేఖర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ భూంరెడ్డిలు అభినందించారు.

## కేకే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు

**సూర్య తంగళ్ళపల్లి**



చిన్న లింగాపూర్ నరసింహుల పల్లె, బాలమల్లు పల్లె గ్రామాల లోని 2500 ఎకరాల వరకు పంట పొలాలు ఎండిపోకుండా విరలాపూర్ కెనాల్ నుండి ఎల్ఎం5 కెనాల్ ద్వారా నీళ్లు వచ్చేందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ ఎంపీటీసీ బైర్నెని రాము ఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రాము మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నీళ్లు రావాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పరిష్కారం చూపలేదు, కేకే మహేందర్ రెడ్డి విరలాపూర్ కు చెందిన రైతుల భూమి నష్టపోతున్నారని తెలుసుకొని జిల్లా కలెక్టర్ దగ్గర నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం ఎలక్షన్ కోడ్ అయిపోగానే ఇస్తామని హామీ ఇచ్చి కాల్వ తీయించడం ద్వారా రంగనా యక సాగర్ నీళ్లు రైతుల పొలాల్లోకి వస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 10 మార్చి 2025

4


## నేటి నుండి శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామ సమీపంలోని స్టేట్ హైవే 7ప్రక్కన గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహాస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కోశాధికారి తరాల శివ కుమార్ తెలిపారు.స్వామివారి బ్రహ్మోత్సవాలు మార్చి



10 వ తేదీ నుండి 14 వరకు అత్యంత వైభవంగా కనుల పండువగా నిర్వహిం చేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ బ్రహ్మో త్సవాల్లో భాగంగా



10 తేదీ సాయంత్రం వసంతోత్సవం, శ్రీ నాగ పెల్లి లక్ష్మి నరసింహుడి కళ్యాణ మహోత్సవం, 11తేదీన శ్రీ యంత్రార్చన, దశవతార హోమం, తీర్థ ప్రసాద వితరణ, అశ్వవాహనోత్సవం, 13 న గిరిప్రదక్షణ, 14 తేదీన రథోత్సవం, జాతర, స్వామివారి ఏకాంత సేవ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. ఐదు రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగనున్నాయి.జాతర ఉత్సవాలకు జిల్లా నలుమూలలనుండి వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొంటారాని, భక్తుల సౌకర్యర్థం త్రాగునీరు, వాహనాల పార్కింగ్ స్థలం, టాయిలెట్లు, ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారి కళ్యాణం, రథోత్సవం, ఉద్వాసన పూజాకార్యక్రమాలను ప్రధాన అర్చకులు విష్ణువర్ధన చార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, వైస్ చైర్మన్ పాదం సురేష్ తెలిపారు.

## ప్రతి ఆదివారం "అంబేద్కర్ స్మరణం"

**- డిక్కీ జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో "ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం" కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్ నివాళ్లు అర్పించారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇచ్చారు. ఆయనకు సమంతర బుక్ హౌస్ ప్రచురించిన తెలుగు భారత రాజ్యాంగం ప్రతిని బహుమతి గా అందించారు. కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు నకుమాళ్ళ లక్ష్మినారా యణ, మద్దెల నారాయణ, చిత్తరి ప్రభాకర్, కయితీ శ్రీనివాస్,దుమల్ల రాజకుమార్, బయ్య శాంతయ్య, చింతకుంట్ల గంగాధర్, బత్తుల రాజేందర్, చిత్తరి నారాయణ, షేర్ల రమేష్, నీరటి వెంకటేష్, మ్యాదరి రమేష్, కడ మండ వెంకటి, చింతకుంట్ల నరేష్, బొల్లం రమేష్, హనుమంతు, నల్ల సురేష్, బోనగిరి నారాయణ, చిర్ర నరేష్, కొత్తూరు రవి, కొంగర పవన్, దుబ్బ లింగయ్య, వాడ్కాపురం శ్రీనివాస్, కొప్పుల వెంకటరమణ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## నడి రోడ్డుపై బోరు... పట్టించుకోని అధికారులు...

**సూర్య మెట్‌పల్లి**



అనుమతులు లేకుండా పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ బోర్‌ల తవ్వకాలు జరుపుతున్నారు. ఇంటి అవసరాలకు, వ్యవసాయ పనుల కోసం బోర్‌లు తవ్వాల్సి వచ్చిన సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసారిగా పొందవలసి ఉంటుంది. అయినా కొందరు ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదు. ఎవరికి లేని రూల్స్ నాకెందుకు అనుకున్నాడేమో పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్ పాత బస్టాండ్ గాజుల పేట్ రోడ్ లో తన ఇంటి ముందు ప్రభుత్వ రోడ్డుపై నిబంధనలను తుంగలోతొక్కి శనివారం సాయంత్రం రోడ్డు మధ్యలో బోర్ తవ్వించాడు. నిత్యం అదే రోడ్డు పై తమ కార్యాలయానికి రాకపోకలు సాగించే అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై బోర్ వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోకపోవడంపై ఆ బోర్ తవ్వకం అధికారులకు కనబడలేదో..? లేక ముడుపుల మాయలో పడి పట్టించుకోలేదో..? లోగోట్టు పెరుమాళ్ళకు తెలియాలి అంటూ ఆ రోడ్డు పై ప్రయాణిస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న పట్టణ ప్రజలు గుసగుసలాడుకున్నారు. ఇదిలా ఉంటే ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మోహన్ ను వివరణ కోరేందుకు (సూర్య దినపత్రిక) విలేఖరి ఫోన్ ద్వారా ప్రయత్నించగా స్పందించలేదు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బోగ లావణ్య-కీ.శే లింగ మూర్తి కుమార్తె వివాహానికి రాయికల్ పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘ సభ్యులు ఆర్థిక చేయూతను అందజేశారు. యువతి వివాహానికి సంఘ సభ్యులు రూ .10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాధం,సామల్ల సతీష్,ప్రధాన కార్యదర్శులు మామిడాల లక్ష్మి నారాయణ,ఆడెపు రాజీవ్ నేత ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ,సిరిపురం రఘు,ఎలిగేటి సతీష్, సింగని సతీష్,కోశాధికారులు సిలివేరి నర్సయ్య,బొమ్మకంటి నవీన్,సంయుక్త కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ,గంట్యాల ప్రవీణ్, అష్టమ వాడ పెద్దలు, పోపా సభ్యులు,గౌరవ సలహా దారులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య కోరుట్ల రూరల్**



భారతీయ కిసాన్ సంఘ్ వెంకటాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా వెంకటాపూర్ గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఇప్ప రాజేందర్, జవ్విరాజన్న, గ్రామ శాఖ అధ్యక్షులు ధ్యాగ వెంకటేష్, తోట వెంకటేష్, బరకం వెంకటస్వామి, ధ్యాగ గంగాధర్, విట్టల రాజేందర్, ఆకుల గంగాధర్, భాష చంద్రశేఖర్, బరకం మహేష్, తోటలింగారెడ్డి, మాజీ ఎంపీపీ తోట నారాయణ, మాజీ సర్పంచ్ తోటలింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ బాస గంగారెడ్డి, రైతులందరూ పాల్గొన్నారు.

## ధన్వంతరి దేవాలయంలో సత్సంగం ప్రారంభం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో నూతనంగా సూర్య సత్సంగము ఆదివారం ప్రారంబించారు. ఫౌండర్ చైర్మన్ వడ్లగట్ట రాజన్న నేతృత్వంలో వొడ్నాల శ్రీనివాస్, బారతాల రాజసాగర్ సంధాన కర్తలుగా నిర్వహించారు. సత్సంగం ముగిసిన తర్వాత స్వామి హారతి తీర్థ



ప్రసాదములు అందజే శారు. ఈ కార్యక్రమునకు అధ్యక్షులు పాల్తెపు శంకర్, వూటూరి పురుషోత్తం, పల్లెర్ల ఉమాపతి తదిత రులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి విరాళం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్ గ్రామా నికి చెందిన నిమిషకవి నవీన్ భీమారం మండలం మన్నెగూడెం లోని పల్లగుట్టపై నూతనంగా నిర్మిస్తున్న దేవాలాయాలలోని అయ్యప్ప ఆలయ ధ్వజస్తంభముకై లక్ష ఎనుబది రెండు వేల రూపాయల ను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అయిలాపూర్‌లోని తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు వారి వెంట కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి,మన్నెగూడెం తాజా మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాజీ సర్పంచ్ తేలు నరేష్, గురు స్వామి కొండ కిషన్ గౌడ్, సూర్యా మెడికల్ రమేష్, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కేనాల్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం శివార్లలోని ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం ఆదివా రం లభ్యమైంది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ పోలీసులు మృత దేహాన్ని కేనాల్ నుండి బయటికి తీసి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేడు ప్రజావాణి యథాతథం

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం మార్చి 10వ తేదీ సోమవారం నుండి యథాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా రద్దు చేయబడిన ప్రజావాణిని తిరిగి నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తమ అర్జీలను సమర్పించవచ్చని సూచించారు.

## రేషన్ బియ్యం పట్టివేత...

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని వెల్లుల్ల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో ఎస్సై కిరణ్ కుమార్ విజిలెన్స్ అధికారులతో కలసి దాడులు నిర్వహించగా మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఓ పాడుపడిన ఇంటిలో 17 బస్తాలు సుమారు 8 క్వింటాళ్ల 85 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని. రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తి పోలీసులు అక్కడికి వస్తు న్నారని గమనించి పారిపోయాడని పరారీలో ఉన్న రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తిని పట్టుకొని తదుపరి చర్య నిమిత్తం కోర్టులో హాజరు పరచిన్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ధరూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వ ర్యంలో ఆదివారం ఉచిత కాలేయ వైద్య శిబిరం నిర్వహించగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు డా.హేమంత్, డా.నవీన్ పొలవరపు, డా.మన్విత, మాజీ ఏఎంసి చైర్మెన్ దామోదర్ రావు, మాజీ సర్పంచ్ ప్రభాకర్,మాజీ ఉప సర్పంచ్ మహేష్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ముగిసిన క్రికెట్ లీగ్ పోటీలు



**సూర్య, సెంటినరీ కాలనీ**

గత నాలుగు రోజులుగా మంథని జేఎన్టీయూ కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో జరుగుతున్న బి-జోన్ స్థాయి క్రికెట్ లీగ్ కం నాకౌట్ టోర్నమెంట్ లో ఆదివారం లీగ్ పోటీలు ముగిశాయి. నాలుగు గ్రూపుల లీగ్ పోటీలు పూర్తయ్యాయి. చివరి రోజున కొండగట్టు జేఎన్టీయూ ఆడిన రెండు లీగ్ మ్యాచ్ లు నెగ్గి సెమీ ఫైనల్ కు అర్హత సాధించింది. ఉదయం నర్సంపేట కు చెందిన జయముఖి కళాశాల కరీంనగర్ కు చెందిన జ్యోతిష్మతి కళాశాల జట్టుపై 28 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన జయముఖి 102 పరుగులు చేసింది. భార్గవ్ 29 పరుగులు చేయగా హర్షిత్ 4 వికెట్లు తీశారు. అనంతరం జ్యోతిష్మతి 89 పరుగులే చేసి ఓటమి పాలయింది. అరుణ్, శివ చెరో రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా జయముఖి కళాశాలకు చెందిన శివ ఎంపికయ్యాడు. రెండో మ్యాచ్ లో కొండగట్టు జేఎన్టీయూ మొదట బ్యాటింగ్ చేసి 190 పరుగుల భారీ స్కోరు చేసింది. రేవంత్ 43, అఖిల్ 35 పరుగులు చేయగా వికాస్ 2 వికెట్లు తీశారు. అనంతరం జ్యోతిష్మతి 138 పరుగులే చేసి 52 పరుగుల తేడాతో ఓడింది. శ్రావణ్ ఒక్కడు 52 పరుగులు చేయగా ఎం.సాయి తేజ, సాయి కిరణ్ చెరో రెండు వికెట్లు తీశారు. కొండగట్టు కు చెందిన ఎ.అఖిల్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. సాయంత్రం జరిగిన మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన కొండగట్టు జట్టు 129 పరుగులు చేసింది. ఎం.సాయితేజ 30, రేవంత్ 36 పరుగులు చేయగా కోరే శివ 3, అరుణ్, శివ చెరో రెండు వికెట్లు తీశారు. జయముఖి కేవలం 99 పరుగులు చేసి ఓటమి పాలయింది. సాయి కిరణ్ 3, కన్నయ్య, రాము చెరో రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా సాయికిరణ్ ఎంపికయ్యాడు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి గోదావరి ఖనికి చెందిన కంటి వైద్యులు దుర్గాప్రసాద్, పిడియాట్రిస్టు మోరే సత్యంబాబు లు హాజరై బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి పింగిళి కృష్ణారెడ్డి, ఎంపైర్లు నాగకృష్ణ, సూర్య, సత్య పాల్గొన్నారు. సోమవారం మంథని జేఎన్టీయూ కొండగట్టు జేఎన్టీయూతో, వరంగల్ కు చెందిన వాగ్దేవి (అటానమస్) జట్టు మరో వాగ్దేవి(జేఎన్టీయూ) జట్టుతో తలపడుతుంది. ఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం జరుగుతుంది.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లోని ఓసీపీ-2 ప్రాజెక్టులో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న బొడ్డు వినయ్ కుమార్ సతీమణి ప్రణతి జన్మదినాన్ని పుర స్కరించుకొని కలవచర్ల గ్రామం గణేష్ నగర్‌లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ యువకులు తమ ఇంట్లో జరిగే శుభకార్యాలకు హంగు ఆర్భాటాలకు పోకుండా సేవా కార్యక్రమాల వైపు ఆలోచించడం చాలా గొప్ప విషయమని, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బొడ్డు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గతంలో అనేక రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఈ రోజు వారి సతీమణి పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. దీనిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది యువత సేవా కార్య కమాలలో విస్తృతంగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వేము కనకయ్య, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ప్రదీప్, సమ్మయ్య యాదవ్ వేము అంజి యాదవ్,మామిడి హరీష్, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కోరిన ఏఐటీయుసీ ప్రతినిధులు**



**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్రంలోని నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి కాలరీస్‌కు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ ప్రతినిధులు కోరినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులో ఉప ముఖ్యమంత్రిని కలిసి ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి కాలరీస్‌కు కేటాయిస్తేనే సంస్థకు భవిష్యత్తులో మనుగడ ఉంటుందని, లేకుంటే సంస్థ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని భట్టి విక్రమార్క కు చెప్పినట్లు తెలిపారు. సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-3, ఇల్లందు ఓసి-3, గతంలో అనుమతులు ఇచ్చిన తాడిచెర్ల గనులను సింగరేణి సంస్థకు కేటాయించి ఉత్పత్తి ప్రారంభించాలని కోరినట్లు చెప్పారు. మణుగూరు పివికే-5, కేటికే ఓసి, ఇల్లందు ఓసి లలో బొగ్గు తీసే పనులను కాంట్రాక్టర్లతో చేపించాలని చూడడం సరికాదని అన్నారు. సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కార్మికుల తోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని, కొత్త గనుల కోసం టెండర్లు వేయాలని ఉపముఖ్యమంత్రిని కోరినట్లు సీతారామయ్య తెలిపారు. భట్టి విక్రమార్కను కలిసిన ప్రతినిధి బృందంలో ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, వైవి.రావు, మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.కె.బాజీ సైదా, ఆరెల్లి పోశం, జిగురు రవీందర్, ఎం.ఆర్.సి.రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## పాములు పట్టే భాస్కర్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన పోతరవేణి భాస్కర్ ఎలియాస్ పాముల భాస్కర్ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. బేగంపేట గ్రామం తో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల ప్రజలను విష సర్పాల బారి నుండి పోతరవేణి భాస్కర్ కాపాడుతూ, ప్రజలకు సేవ చేశాడు. ఈ ప్రాంతంలో ఎక్కడ పాములు కనిపించిన ఆయనకు ఫోన్ చేస్తే, వెంటనే అక్కడకు భాస్కర్ చేరుకుంటాడు. పాములను పట్టే నైపుణ్యాన్ని భాస్కర్ ఇతరులకు కూడా నేర్పించాడు. మృతుడి సేవలను కుటుంబ పరిస్థితిని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్తానని కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ తెలిపారు. ఆయన మృతికి సంతాపం వెలిబుచ్చారు.

## ఆర్.ఎస్.కే సేవలు గణనీయం

**- ఇలాంటి సేవలు మరింత కొనసాగించాలి**
**- మహిళ కమిషన్ సభ్యురాలు రేవతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో రేండ్ల శారద కుమారస్వామి (ఆర్.ఎస్.కే) సేవలు గణనీయమని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ బోర్డు మెంబర్ కటారి రేవతి రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం కలవచర్ల గ్రామ మహిళలకు ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం ద్వారా మహిళలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ బోర్డు మెంబర్ కటారి రేవతి రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గతంలో ఆపన్నహస్తం ద్వారా రేండ్ల శారద కుమారస్వామి నాలుగు బ్యాచులుగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఇప్పించి వారికి పరీక్షలు నిర్వహించారు. ఎన్ఎసి ఆధ్వర్యంలో మహిళలకు సర్టిఫికెట్లు మరియు ఒక చిరు బహుమతిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ మహిళలు స్వయం స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఆలోచించి వారికి ఏ రంగంలో ఆసక్తి ఉందో గమనించి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆర్ ఎస్ కె ఆపన్నహస్తం ద్వారా నేర్చుకున్న మహిళలందరూ తమ విద్యను ఆచరణలో పెట్టడం తో పాటుగా ఇతరులకు నేర్పించే దిశగా వెళ్లాలని కోరారు. దీని వలన మహిళలకు చిరు ఉపాధి అయిన అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మీ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ముందు వరసలో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ కంకటి శ్రీనివాస్ వైద్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌ను అవమానపరిచిన
## దుండగులను కఠినంగా శిక్షించాలి

**సూర్య మంథని**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూరు గ్రామంలో బాబాసాహెబ్అంబేద్కర్ ను అవమాన పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలని మంథనిలో ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నగునూరు గ్రామంలో కొంతమంది దుండగులు అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమాన పరిచారని ఈ సంఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ ను గొప్ప మహనీయులగా గుర్తిస్తే, భారతదేశంలో ఉన్న కొంతమంది దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని, ఈ సంఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం మంథనిలోని అంబేద్కర్ విగ్రహానికి పలాభిషేకం చేసి పూల మాలలు వేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, దళిత నాయకులు బూడిద తిరుపతి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్, నాయకులు ఇరుగురాళ్ల ప్రసాద్,ఖలీల్, మాస్టర్ సంపత్, సర్వర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి

**సూర్య ఎలిగేడు**



మండలంలోని ముప్పిరితోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్దోళ్ల ఐలయ్య తండ్రి పెద్దోళ్ల పోచాలు (75) గత 9 రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం పెద్దపల్లి మాజీ ఎం ఎల్ ఎ దాసరి మనోహర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరమర్శించాడు. ఆయనతో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు తానిపర్తి మోహన్ రావు, విజయ్ గౌడ్ బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకం

## - సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాం లో వక్తలు నవత దేశ్ పాండే, ప్రదీప్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకంగా మారిందని ప్రముఖ యూట్యూబర్, జర్నలిస్ట్ నవత దేశ్ పాండే అన్నారు.సమాచార భారతి కల్చరల్ అసోసియేషన్ కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాం ఆదివారం స్థానిక పాండురంగ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో 'భారతీయ సమాజంలో స్త్రీ" అనే అంశం పై జర్నలిస్ట్ నవత మాట్లాడారు. ఆడవారిని గౌరవించే సుసాంప్రదాయం కేవలం హిందూధర్మంలోనే ఉందని,భారతీయ మహిళలు ప్రపంచంలోని అన్ని సాంప్రదాయాలలోని మహిళల కన్నా ఆదర్శవంతమైనవారని చెప్పారు.ప్రస్తుతం భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల మీద సామాజిక మాధ్యమాలలో విష్రప్రచారం జరుగుతోందని , దానిని ఎదుర్కోడానికి ప్రతీ మహిళ వీరనారి ఝాన్సీలక్ష్మీభాయి లాగా శక్తిస్వరూపిణిలా మారి తప్పుడు ప్రచారాల్ని తిప్పికొట్టాలని,భారతీయ మూలాలను మరవకూడదని తెలిపారు.ఆడవారంటే వంటింటి కుందేల్లు కాదని, వారు విజ్ఞానగనులని వేదకాలం నుండి నిరూపింపబడుతుందన్నారు. వేదకాలం నుండి మహిళలకు అపారమైన గౌరవం ఉందేదని, మగవాడు ఆచరించే ప్రతి ధర్మకార్యం లోను సమానమైన స్థానం స్త్రీ కి ఉందన్నారు.దీనివల్ల సాన్నిహిత్యం పెరిగి స్నేహం



దృఢమవుతోందని,అందుకే ఆమెకు అర్ధాంగి అనే పేరు సార్ధకమైందని, ఆనాటి ఈ మహోన్నత భావనే ఈనాటికి స్త్రీలపై ఉత్తమమైన ప్రభావాన్ని చూపించి తన బాధ్యతలను అభ్యుదయ పథంలో ప్రకాశిస్తోందని తెలిపారు. అతి పవిత్రమైన వేదాలలో మంత్రద్రష్టలుగా స్త్రీలు ఉన్నారన్నారు. "యత్రనార్యస్తుపూజ్యంతే రమంతే తత్రదేవతా." అన్న మనుస్మృతి ప్రకారం ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అటువంటి చోట దేవతలు నివసిస్తారన్న వాక్యాన్ని పరమప్రమాణ ంగా స్వీకరించిన ఈ భారతీయ సమాజంలో అనాదిగా స్త్రీలు పూజింప బడుతూ, గౌరవింపబ డుతూ, సమాజంలో వారి పాత్రను అత్యంత సమర్ధవం తంగా నిర్వహిస్తున్నారు. పురాణకాలం నుంచి ఈనాటి వరకు ఎటువంటి సవాలునైనా స్వీకరి స్తూ తను దేనికీ తక్కువ కాదని నిరూపించు కుంటోంది మహిళ.,మహిళలో జాతీయవాద భావజాలం మరింత పెరగాలని ఆశిస్తున్నానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమాచార భారతి సంయుక్త కార్యదర్శి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టుల కలయికే ఈ సోషల్ మీడియా సంగమం ముఖ్యోద్దేశమని తెలిపారు. నెట్‌వర్కింగ్, ట్రెండ్ సెట్టింగ్ లక్ష్యంగా నిత్య శక్తితో ముందుకు సాగా లని పిలుపుని చ్చారు.సోషల్ మీడియా లోని అసత్య కథనాలని సరైన నిజాలతో తిప్పికొట్టడం లో సోషల్ మీడియా కార్యకర్తలు క్రియాశీలంగా ఉండాలని తెలిపారు.అలాగే,సోషల్ మీడియా ద్వారా కంటెంట్ అందించేవారంతా ఆ కంటెంట్ ప్రభావం సమాజంపై ఏ విధంగా ఉంటుందనేది ఆలోచించి, దేశానికి మేలు చేసే రీతిలో ప్రధాన స్రవంతి మీడియాని సైతం ప్రభావితం చేసేలా పనిచెయ్యాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతను గుర్తెరిగేలా మీడియాను నడిపించగల గాలన్నారు. ప్రతి ఒక్కరూ మన దేశం, మన సమాజం, మన సంస్కృతి అనే దృష్టికోణంతో శక్తిమంతమైన కథనాలు ఇవ్వాలని తెలియజేస్తూ, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్లు కథనాన్ని ఆసక్తి కలిగించేలా మొదలుపెట్టడం, వీలైనంత క్లుప్తతను పాటించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తడిగొప్పుల శంకరయ్య,పురాణం రాము,గీకూరి శ్రీనివాస్,సామల కిరణ్, కట్టావేణుగోపాల్, ఎలగందుల సత్యనారాయణ, విమల్, బాలరాజు తదితరులతో పాటు అనేక మంది కార్యకర్తలు, సోషల్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో పోటీ చేస్తాం

సూర్య, వీణవంక



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వీణవంక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ధర్మ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని కరీంనగర్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు తాళ్ల నరేష్ తెలిపారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ధర్మసమాజ్ పార్టీ (డీఎస్పీ) వీణవంక మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేష్ తెలిపారు. వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన మహాకాళి రమేష్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అంబాల కిరణ్, బొంగోని తిరుపతి గౌడ్, కార్యదర్శి దరిపల్లి నరేష్, అంబాల చింతన్, కోశాధికారులు గాజుల కుమార్, కార్యవర్గ సభ్యులుగా వినయ్, మహేష్, అనిల్, వినోద్, చందు, రాజు, లక్ష్మణ్, కుమార్, హరీష్, ఆంజనేయులు, అనిల్ కుమార్, చందులను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు సాహు మహరాజ్, అంబేద్కర్ కోరుకున్న రాజ్యాన్ని తెలంగాణ డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో స్థాపిస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం ఎల్లవేళలా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి అన్నారం బాబు, రాష్ట్ర ధర్మ స్టూడెంట్ యూనియన్ కో కన్వీనర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రాణింపు

- ఉపాధ్యాయులు వెంకటరంగయ్య

సూర్య,చొప్పదండి



విద్యార్థి దశలో క్రమశిక్షణ ఉన్నట్లయితేనే జీవితంలో రాణించడం తోపాటు స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు వెంకటరంగయ్య అన్నారు.గుమ్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు వెంకటరంగయ్య, సత్యనారాయణ, రాములు, ఆనంద్, రాజరాజేశ్వర్, శ్రీధర్ లను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులుమాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే క్రమశిక్షణను అలవర్చుకున్నట్లయితే భవిష్యత్తులో రాణిం చడంతోపాటు ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోహన్, నర్సింగం, మహేష్, రవి, వేణు, బాలకృష్ణ, రాములు, సుధాకర్, కమల, మమత, భార్గవి, లత, శ్రీలత, మధు శ్రీ, స్వాతి, జమున, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# 50 వేలు విరాళం అందించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి

సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి లోని శ్రీ లక్ష్మిచేన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ నాయకులు తిమ్మాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు 51,116/- రూపాయల విరాళాన్ని అందజేశారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి మూలవిరాట్ విగ్రహ జీర్ణోద్ధరణ భాగంగా త్వరలో నూతనంగా నవగ్రహాలు మరియు ధ్వజస్తంభం ప్రతిష్టాపన నిమిత్త నేడు కార్యక్రమ పనులు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుమ్మనపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పురాతన ఆలయ విశిష్టతను స్థానికులు వివరించగా.. స్పందించిన ఆయన వెంటనే ఆలయానికి 51,116/- రూపాయల



విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. అలాగే మాజీ ఎంపీపీ సుధగోని శారద- లక్ష్మీనారా యణ గౌడ్ నవగ్రహాలను అందజేశారు. అంతకుముందు గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షులు,గీకూరు మల్లయ్య, ముదిరాజ్ కులస్తులు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి మున్నూరు గోవిందరావు, మల్లాపూర్ వెంకట్ రెడ్డి పోలు రాము, రమేష్, సుధగోని ఆంజనే యులు గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, దుర్గం మద నయ్య పార్నంది దుర్గయ్య జేజెల సంపత్, నాంపల్లి ఆంజనేయులు,రావుల శ్రీనివాస్ గౌడ్, రావుల శంకర్ గౌడ్, బీనపల్లి రాజయ్య, కొలిపా క స్వామి పార్నంది జలపతి, కొయ్యడ శ్రీని వాస్,రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్, సాన గొండ సంపత్,సుదగోని పరశురాములు, బాణాల శ్రీకాంత్ దామ వెంకన్న, సానగొండ సంపత్, అలువాల కనక రాజేశం,కందుకూరి ఈశ్వర చారి కొయ్యడ తిరుపతి,రావుల అరవింద్ గౌడ్, కందుకూరి హరికృష్ణ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అంబేద్కర్‌ను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

సూర్య, చొప్పదండి



జగిత్యాల జిల్లాలో సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పైన చెప్పుల దండ వేసి అవమా నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాల మహనాడు, బిఎస్పీ ఆధ్వర్యంలో చొప్పదండి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. నిందితులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని,దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాల మహా నాడు మండల అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య, బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పిట్ట మనోహర్,పిట్టల ఉదయ్, పిట్ట నవీన్, కాటం శంకర్, కుక్కల రామయ్య, కాయిత లచయ్య, పిట్ట నర్సయ్య, తమ్మడి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలి

సూర్య కొత్తపల్లి



తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా రంగానికి 30% నిధులు కేటాయించాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలంటే తక్షణమే అధిక నిధులు కేటాయించాలని లేనిపక్షంలో మళ్లీ గతంలో జరిగిన విధంగా విద్యారంగం అభివృద్ధి కుంట పడుతుందని అన్నారు. విద్య రంగాం అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం తక్షణమే నిధులను కేటాయించి విద్యారంగ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం

- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి

సూర్య కొత్తపల్లి

సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామా జిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ప్రతి ఒక్కరు సమాజంలో ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. మంచి అలవాట్ల తో మెలిగినప్పుడే మంచి ఆరోగ్యం తో ఉంటారని పేర్కొన్నారు. ప్రతిరోజు నానబెట్టిన బాదం పప్పులను తినాలి అని, గ్రీన్ టీ తాగాలని, వేసవిలో నిమ్మరసం తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వాకర్స్, అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదివరాహ స్వామి ఆలయంలో సీల్డ్ టెండర్ల ఆహ్వానం

- ఈఓ కాంత రెడ్డి

సూర్య సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ మండలంలోని శ్రీ ఆదివరాహ స్వామి ఆలయంలో సీల్డ్ టెండర్ కం-బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ



ఈఓ కాంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టెంకాయలు, పూజ సామాగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేయడానికి, కిరాణా సామాగ్రి సరఫరా చేయుటకు టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. టెండర్ వేయడానికి ఈ నెల 10వ తేదీ చివరి తేదీ అని తెలిపారు.

# నియోజకవర్గం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా

## - ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

చొప్పదండి నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నానని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ డిపో నుండి గంగాధర మండలం కురిక్యాల మీదుగా ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగాధర మండలం గర్శకుర్తి, బోయినపల్లి మండలం మర్లపేట, బోయినపల్లి నుండి వేములవాడ వరకు గతంలో ఆర్టీసీ బస్సును నడిపించిన అధికారులు ఆ తర్వాత నిలిపివేశారు.ఆర్టీసీ బస్సును నిలిపివేయడంతో ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లడానికి గంగాధర మండల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.అంతేకాకుండా మినీ సిరిసిల్లగా పేరు పొందిన గర్శకుర్తి గ్రామంలోని నేత కార్మికులు వ్యాపార వాణిజ్య లావాదేవీల కోసం సిరిసిల్ల పట్టణానికి వెళ్లడానికి ఇబ్బంది పడ్డారని అన్నారు.ఆర్టీసీ బస్సును పున:ప్రారంభిస్తే సిరిసిల్లతో వ్యాపార వాణిజ్య అవసరాల కోసం వెళ్లడానికి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకోవడానికి సులభంగా వెళ్లడానికి అవకాశం ఉంటుందని గమనించి మళ్ళీ బస్సును యధావిధిగా పునఃప్రారంభించినట్లు తెలిపారు. కరీంనగర్ పట్టణానికి వెళ్లడం కూడా సులభతరం అవుతుందని అన్నారు. బస్సును నడుపడం ద్వారా గంగాధర,బోయినపల్లి మండలాల్లోని మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడానికి అవకాశం ఏర్పడుతుందాన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, రోమల రమేష్, కర్ర బాపు రెడ్డి, కొల ప్రభాకర్, అలవాల నాగలక్ష్మి తిరుపతి ,రేండ్ల శ్రీనివాస్, దోమకొండ మహేష్, గంగాధర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.






# ఓఎంఆర్ షీట్లతో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

## - ఎస్.ఎస్.సి ప్రీ ఫైనల్ పరీక్షల్లో నూతన ప్రయత్నం

**సూర్య, హుజురాబాద్**

పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ఉన్న భయాందోళనను కొంతమేర తగ్గించడం కోసం విద్యాశాఖ ఈ ఏడాది ఎస్.ఎస్.సి ప్రీ ఫైనల్ పరీక్షల్లో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ఓఎంఆర్ షీట్లు అందించి అవగాహన పెంచే ప్రయత్నం చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలల్లో గాని చదివే పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై భయం ఉండడం సహజం. ఎలా రాస్తామో...? ఎలా జరుగుతుందో...?? నేను నెగ్గుకు రాగలనా...? అనే మీమాంస పిల్లల్లో ఉండడం సహజం. ఈ మానసిక ఒత్తిడి వల్లనే ఎంత మంచి గా చదివే విద్యార్థిని, విద్యార్థులైన పరీక్షల సమయంలో తీవ్రమైన ఒత్తిడికి లోనై పరీక్షల్లో వచ్చిన జవాబులు సైతం రాయకపోయిన సంఘటనలు కోకొల్లలు. దీన్ని నివారించడం కోసం గతంలో ప్రైవేటు పాఠశాలల యజమానులు వారి పిల్లల మనసుల్లో ఉన్న భయాందోళనలు తొలగించడం కోసం వ్యక్తిత్వ వికాస నిపుణులతో ఓరియంటేషన్ తరగతులు నిర్వహించడం చేస్తుంటారు. కానీ ప్రభుత్వ పాఠశాలలో అలాంటి తరగతులు జరగడం లేదు. దీంతో పిల్లల్లో వార్షిక పరీక్షలు అంటే తీవ్రమైన ఒత్తిడి మాత్రం ఉంటుంది. పిల్లల తల్లిదండ్రులు సైతం పరీక్షలు వస్తున్నాయి అంటూ... వారిని హెచ్చరిస్తూ ఉండడంతో వారికి ఆ పరీక్షలు అంటే మరింత భయం పెరుగుతుంది. దీనికి తోడు పదవ తరగతి పిల్లలకు మార్నింగ్ క్లాసులు, నైట్ క్లాసులు, ప్రత్యేక తరగతులంటూ పాఠశాలలో పిల్లలకు తరగతులు నిర్వహిస్తుండడంతో మానసిక ఒత్తిడి వారిలో పెరగడం సహజం. మామూలుగా తాము చదివే పాఠశాలలో రాసిన పరీక్షల పద్ధతికి వార్షిక పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రాల్లో ఉండే పద్ధతికి తేడా ఉండడంతో చాలా మంది పిల్లలు తికమక పడడం సహజమవుతుంది. వార్షిక పరీక్షల్లో ఓఎంఆర్ షీట్లు ఇవ్వడం, జవాబు పత్రాలు ఒక్కటే ఉండడం, పరీక్షల్లో ఇన్విజిలేటర్లు, పోలీసులు, కొత్త కొత్త విద్యార్థులు తమ పక్కన పడడం ఇవన్నీ వారిలో మరింత భయాన్ని పెంచుతాయి. దీని వల్ల సక్రమంగా చదివే విద్యార్థులు సైతం మొదటి, రెండు పరీక్షలకు కొంత భయపడడం సహజంగా జరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది పిల్లలు మొదటి తెలుగు పరీక్ష రోజు వచ్చిన జవాబులు సైతం రాయలేకపోయామని, తల్లిదండ్రుల వద్ద, ఉపాధ్యాయుల వద్ద వాపోయిన సంఘటనలు ఉన్నాయి. విద్యాశాఖ ఈ ఏడాది పిల్లల్లో వార్షిక పరీక్షలపై కొంత అవగాహన కల్పించడం కోసం ప్రయోగాత్మకంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జరిగే ఎస్.ఎస్.సి ప్రీ ఫైనల్ పరీక్షల్లో ఆంగ్లము, గణిత పరీక్షల సమయంలో ఓఎంఆర్ షీట్లు ఇచ్చి వారికి కొంత అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేసింది. ఈ నేపథ్యంలో మండల విద్యా శాఖ అధికారులు అన్ని పాఠశాలలకు ఓఎంఆర్ షీట్లను పంపిణీ చేసి వాటి వినియోగం పిల్లలకు వివరించాలని, కాబోయే పరీక్షలకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.






**- పిల్లలకు అవగాహన పెరుగుతుంది**
**ఎంఈఓ శ్రీనివాస్**

ప్రీ ఫైనల్ పరీక్షలలో విద్యార్థులకు ఓఎంఆర్ షీట్లు అందించడం ద్వారా వార్షిక పరీక్షలపై భయం పోయి అవగాహన పెరుగుతుందని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ అన్నారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో వడ్లమూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వడ్లమూడి ఫౌండేషన్ వారు మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా కపిల్ బాల కుటీర్ విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. వడ్లమూడి ఫౌండేషన్ చైర్మన్ వడ్లమూడి రంగా రావు ప్రస్తుత కాలంలో ఆడపిల్లలు ఎలా జీవించాలి, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలను విద్యార్థులకి తెలపారు. అనంతరం డిబేట్, ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థిని జంగ అనూష వడ్లమూడి ఫౌండేషన్ సెక్రటరీ ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పరి జయశ్రీ వేణు (13వ డివిజన్ మాజీ కార్పొరేటర్) ముఖ్యఅతిథిగా అధ్యక్షత వహించారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకుగాను పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, తాటి రాజేశ్వర రావు, తదితరులు హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.



# కాకతీయ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లోని కట్టారాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమమును పాఠశాల కరస్పాండెంట్ సతీమణి శ్రీమతి గున్నాల అర్చన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆ తర్వాత పాఠశాల మహిళా అధ్యాపక బృందము అందరికీ ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.చివరగా ముఖ్య అతిథి గున్నాల అర్చన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని తెలుపుతూ, ఒకప్పుడు మహిళ ఇంట్లో పనులకు మాత్రమే చక్కబెట్టేది, బయట పనులకు వీరికి అంత సామర్థ్యం లేదు అని అవహేళన చేసేవారు కానీ ప్రస్తుతం ప్రతి పనిలో మహిళ లేనిది ఏ పని సాధ్యపడదు అనే స్థాయికి మహిళ ఎదిగింది అని నిరూపించుకున్నాము. అలాగే ఇప్పుడు పాఠశాలల్లో మహిళా అధ్యాపక బృందం ఎక్కువ ఉంటున్నారని, ఇది మహిళల విజయం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమములో పాఠశాల మహిళా అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో వాసవి కపుల్స్ క్లబ్, వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్, కరీంనగర్ నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 300 మంది వాకర్స్ మహిళలు యువకులు, వృద్ధులకు బీపీ షుగర్ పరీక్షలు జరిపి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్, ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్, కోశాధికారి అజయ్ రామ్, వాసవి క్లబ్ రాధాకృష్ణ, ప్రదీప్, సామా లక్ష్మణ్ ,వనిత క్లబ్ క్లబ్స్ అధ్యక్షురాలు రజిత, కరీంనగర్ డిస్ట్రిక్ట్ వాకర్ అసోసియేషన్ కోశాధికారి వోల్లాల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ వాకర్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, తిరుపురం సత్యయ్య,సూరం రవన్న కిషోర్ గౌడ్, సూర్యనారాయణ, రవీందర్ గౌడ్ తదితరులు పాలొగొన్నారు.



# రవీందర్ కు ఉత్తమ సేవా పురస్కారం

**సూర్య, హుజురాబాద్**

కండక్టర్‌గా పదవి విరమణ పొందిన ఆర్కాల రవీందర్‌కు జాతీయ ఉత్తమ సేవ పురస్కారం సామాజికవేత్త, మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ జాతీయ అధ్యక్షులు, ప్రజాకవి, తత్వవేత్త నాగుల సత్యం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ రవీందర్‌కు శాలువా, పురస్కారాన్ని అందజేశారు. సామాజిక సేవను కొనసాగించిన రవీందర్ మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీపాల్ గౌడ్, సభ్యులు దేశబోయిన రవీందర్, సురేందర్, శంకర్, కోటి, భూమయ్య పాల్గొన్నారు.



# పద్మశాలి మహాసభకు తరలిన మండల నాయకులు

**సూర్య, వీణవంక**

ఆదివారం హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లిలో జరిగే 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ కు వీణవంక మండలం నుండి ఆలె మధుసూదన్ ఆధ్వర్యంలో 21 మంది సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గంగారాం మాజీ సర్పంచ్ కుమార స్వామి, గాదె గుణ సాగర్, ఉయ్యాల చంద్రమౌళి, అడిగొప్పల వెంకన్న, బూర శ్రీనులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పది వేల రూపాయలు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి మొండయ్య గత కొద్ది రోజుల క్రితం గల్ఫ్‌లో మరణించగా ఆదివారం రోజున గుండ్లపల్లి మాజీ సర్పంచ్ భర్త బేతల్లి రాజేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.



# అధికారులే అమ్మానాన్నయ్యారు..

- అంగరంగ వైభవంగా అనాథ యువతి వివాహం
- అనాథకు వివాహం జరిపించడం
- చాలా ఆనందంగా ఉంది..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బాజా భజంత్రీలు.. మేళా తాళాలు ఒకవైపు.. పెద్ద ఎత్తున అతిథులు.. వేద పండితుల మంత్రోచ్ఛారణాలు మరోవైపు.. కోలాహలం. సందడే సందడి.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సాయం అందించిన సందర్భం అది. అదొక వైభవోపేతంగా జరిగిన ఘట్టం.. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వివాహ వేడుక.. ఈ వేడుకకు కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియం వేదిక అయింది. ఈ పెండ్లికి పెద్దలుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలుగా వ్యవహరించారు. ఈ వివాహ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సదనంలో పెరిగిన ఓ అనాథ యువతికి ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆ యువతికి తల్లిదండ్రులు లేరు. అనాథ అయినా ఎలాంటి



లోటు రాకుండా అధికారులే అమ్మానాన్న అయ్యారు. తల్లిదండ్రుల బాధ్యతలు నిర్వర్తించారు జిల్లా కలెక్టర్. ఆమెకు కలెక్టర్, ఎమ్మెల్యే సత్యనారాయణ, అధికారులందరూ పెద్దదిక్కుగా నిలిచారు. ఏ యువతికి కూడా జరగని విధంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించి కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేము తోడుగా నిలుస్తామనే భరోసాను కల్పించారు. అనాథలు ఎవరు కూడా ఎవరూ లేరనే బాధ పెట్టుకోవద్దని నిరూపించారు. తల్లిదండ్రులు లేకపోవడంతో 2017లో పూజ (మౌనిక)ను కరీంనగర్ బాలసదనంలో చేర్పించారు. అక్కడ అధికారులు ఆమెకు చదువు చెప్పించడంతోపాటు ఆలనాపాలన చూశారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పెళ్లికి వచ్చే అతిథులకు భోజనం ఏర్పాటు చేసి పెద్ద మనసు చాటుకున్నారు. కలెక్టర్ పమేలా సత్పతి దంపతులను ఆశీర్వదించి.. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని తాను స్వయంగా రాసిన లెటర్ ను వధూవరులకు అందించారు. అదేవిధంగా మౌనిక వివాహానికి జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, జిల్లా యంత్రాంగం, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, ఎన్జీవో నాయకులు వివిధ శాఖల అధికారులు అందరూ సహాయం అందించారు. అందరూ కలిసి మౌనిక వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేమున్నామనే భరోసా కల్పించారు అధికారులు.

**మౌనికకు వివాహం చేయడం**
**చాలా ఆనందంగా ఉంది..**
**ఎల్లవేళలా అండగా ఉంటాం..**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

అనాథ యువతి మౌనికకు జిల్లా యంత్రాంగం తరపున తన ఆధ్వర్యంలో వివాహం జరిపించడం



చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మౌనికకు ముగ్గురు చెల్లెలు ఉన్నారని, వాళ్లకు అమ్మ నాన్న లేరని కలెక్టర్ తెలిపారు. మౌనిక నర్సింగ్ వరకు చదివి ప్రయోజకురాలుగా మారిందని, ఆమెను మరింత ఉన్నత చదువులు చదివించాలని సాయి తేజ, వారి కుటుంబ సభ్యులకు రిక్వెస్ట్ చేశామని తెలిపారు. మౌనిక చెల్లెలు కూడా బాగా చదివించాలని కోరామని పేర్కొన్నారు. వారు కూడా తమ రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మౌనిక చెల్లెలను బాగా చదివించాలని మౌనికకు సాయి తేజకు చెప్పామని పేర్కొన్నారు. వివాహ వేడుకకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సైతం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అధికారులు టీఎన్జీవోలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సాయం అందించారని పేర్కొన్నారు. అనాథలు ఎవరూ బాధపడవద్దని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని, ఆపదలో ఉన్న మనిషికి మనిషిగా ప్రేమతో సహాయం చేయడం గొప్పతనం అన్నారు. మౌనిక కుటుంబానికి సైతం నిరంతరం ఉండగా ఉంటామని, అనాథలకు దారి చూపిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీఓ పర్వీన్, స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు శోభారాణి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, సిడిపిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్ నగదుకు ఎదురు చూపులు

- ప్రజావాణిలో ఫిర్యాదే పాపమా.?
- ఫిర్యాదుదారుడిపై ఎంపిడివో మండిపాటు

**సూర్య మల్లాపూర్**

బీసీ రిజర్వేషన్ ఖరారు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన ఇంటింటి సర్వే లో అహర్నిశలు శ్రమించిన ఎన్యుమరేటర్లలకు నగదు కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్ మండలంలో ఎన్యుమరేటర్ గా విధుల్లో పాల్గొన్న వారు డబ్బులు ఇవ్వాలని కోరుతూ ప్రజాపరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఓ ఎన్యుమరేటర్ ఫిబ్రవరి28 న ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా డబ్బులు ఇస్తాము కార్యాలయానికి రమ్మని మార్చి 01న సూపరిడెంట్ ఎన్యుమరేటర్ కి ఫోన్ చేసి తెలిపారు. హమ్మయ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో సమస్య పరిష్కారం అవుతోందని డబ్బులు వస్తాయని సదరు వ్యక్తి ఆశతో కార్యాలయానికి వెళ్లగా ప్రజావాణిలో ఫిర్యాదు చెస్తావా అంటూ చిన్నస్థాయిలో పనిచేసిన ఎన్యుమరేటర్ ని తిడుతూ ఎంపిడివో మండిపడినట్లు సమాచారం. దింతో సదరు వ్యక్తి మరలా మార్చి 4న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇదిఇలా వుంటే తోటి వారికి డబ్బులు చెల్లించి ఇప్పటికీ తనకు చెల్లించకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం పాపమైందా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అయితే కొద్దిరోజుల క్రితం ఎన్యుమరేటర్ డబ్బుల కోసమై కార్యాలయానికి వెళ్లిన మహిళా ముందు సీనియర్ అసిస్టెంట్ అసభ్యకరంగా మాట్లాడిన విషయం తెలిసిందే. కాగా వారం పాటు కార్యాలయం చుట్టూ తిప్పించుకొని డబ్బులు ఇవ్వడం గమనార్హం.. ఇంతకీ ఏ పద్దతిలో డబ్బులు చెల్లించారు. కొందరికి పారితోషకం చెల్లించడంలో అలసత్వం వహించడానికి కారణాలు ఏంటో తెలియాల్సి వుంది. ఏదిఏమైనా అధికారులను ప్రశ్నిస్తే పగబడతారా అనే భయం కల్పించేలా మండల అధికారులు వ్యవహరిస్తున్నారని సంబంధిత అధికారులతో పాటు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రెనే హాస్పిటల్ లో
# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

- ముఖ్య అతిథిగా సినీ నటి, బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ లహరి షారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక రెనే హాస్పిటల్ కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ సినీనటి ఎంటర్ట్యానర్, సోషల్ యాక్టివిస్ట్ లహరి షారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల సరైన అవగాహన కలిగి ఉండి దృఢమైన ఆలోచన విధానంతో వాటిని ఎదుర్కోవాలని జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిష్కరించే దిశగా ప్రతి మహిళ ఆలోచన చేయాలని ప్రతి చిన్న విషయానికి కృంగిపోకుండా నేను మహిళను నాతో ఏమీ కాదు అన్న ఆత్మ న్యూనతా భావాన్ని విడిచిపెట్టి మహిళా అంటే పురుషుని కంటే ఎందులోనూ తక్కువ కాదు అన్న ధైర్యంతో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో రజిని సంతాన సాఫల్య కేంద్రం చైర్మన్ మరియు రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన డా.బంగారి రజిని ప్రియదర్శిని మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఆరోగ్యపరంగా కూడా స్త్రీలు పురుషుల కంటే ఎంతో మెరుగని కాబట్టి వారు ఎదుర్కొనే సమస్యలకు దీటుగా సమాధానం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి గారు మాట్లాడుతూ మా సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో సింహభాగం



మహిళలే ఉన్నారని వైద్య రంగంలో రోగుల సేవలో స్త్రీల పాత్ర ఎంతో ప్రత్యేకమని వారు అన్నారు. ఈరోజు వైద్యరంగంలో వైద్య విద్యార్థుల్లో చాలావరకు స్త్రీలే ముందున్నారని వారు అన్నారు. వైద్యరంగం అంటేనే నర్సింగ్ అని నర్సింగ్ విభాగం అనేది మహిళలు లేకుండా ఊహించడం అనేది అసాధ్యమని వారు అన్నారు రోగుల సేవలలో స్త్రీల పాత్ర తల్లి లాంటిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్లో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ మహిళ దినోత్సవం లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర చారి, డీన్ మరియు సీనియర్ అనస్థీషియా వైద్య నిపుణులు డాక్టర్ మునిష్, డా. కృష్ణారెడ్డి డా.లతీష్ రెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ దినకర్ తాటిమట్ల, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, బయో మెడికల్ ఇంజనీర్ రతన్, హాస్పిటల్ మేనేజర్ ప్రఫుల్, నర్సింగ్ సూపరింటెండెంట్ సంప్రీతి, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధన కోసం పాటుపడదాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**

మహనీయుల ఆశయ సాధన కోసం పాటుపడదామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. ఆదివారం కోనరావుపేట మండలం కనగర్తి లో వృద్ధుల వికలాంగుల వితంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.. అనంతరం నాగారం లో యాదవ సంఘం నిర్మించిన చౌడలమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత స్వాతంత్ర్యోద్యమంలో అసువులుబాసిన విప్లవ వీరుల్లో అల్లూరి సీతారామరాజు పేరు చిరస్మరణీయం. పోరాటానికి మారుపేరుగా.. విప్లవానికి చిరునామా నిలిచిన అల్లూరి స్ఫూర్తి దశాబ్దాలు గడిచినా.. భారతీయుల గుండెల్లో నిలిచిపోతుందనేది అక్షర సత్యం మని అన్నారు.తెల్లదొరలను గడగడలాడించిన విప్లవ యోధునిగా చరిత్రలో నిలిచిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందదాయకంగా ఉందన్నారు ఇలాంటి మహనీయుల చరిత్ర పౌరులు తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.. యువత జీవితంలో ముందుకు వెళ్లాలంటే ఇలాంటి మహనీయుల బాటలో నడవాలనున్నారు. 10 సంవత్స రాలుగా వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని పనులను ప్రారంభించడానికి ప్రజలు నాకు అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు. ఆనాడు జడ్పీటీసిగా ఎంపీపీగా ప్రతిపక్షంలో ఉన్నన మన ప్రాంతానికి అనేక నిధులు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.. 13 మాసాల క్రితం మీ బిడ్డగా మీరు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటూ వెనుక బడిపోయిన వేములవాడ



నియోజకవర్గాన్ని అన్ని రంగా ల్లో ముందుకు తీసుకెళ్తున్నానని తెలిపారు.. 2015 సంవత్సరంలో భూమి పూజ నిర్వహించిన వేములవాడ బ్రిడ్జి నిర్మాణాన్ని నేడు శంకుస్థాపన చేయ డం జరిగింది అని తెలిపారు.కోనరావుపేట మండల పరిధిలో బ్రిడ్జిల నిర్మాణం త్వరలోనే చేపడ తామని పేర్కొన్నారు.. పార్టీలకు అతీతంగా మీరు ఇచ్చే సూచన సలహాలు పాటిస్తూ ముందుకు పోతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ, ప్యాక్స్ వైస్ చైర్మన్ భూంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అప్పాల నాగ భూషణం, రాజు, వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, నాయకులు గోపాడి సురేందర్ రావు, చేపూరి గంగా ధర్, పల్లం అన్నపూర్ణ, తీగల జయ, మల్లారెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, ఆగేష్, అతికం శ్రీనివాస్ గౌడ్, వృద్ధుల వికలాంగులు, వితంతువుల సంక్షేమ సంఘం నాయకులు, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళాకారుడు జాకబ్ విగ్రహావిష్కరణ

**సూర్య-గోదావరిఖని**




ప్రజా, కార్మిక కళాక్షేత్రంలో సాంస్కృతిక సేనానిగా ప్రజల మన్ననలను పొందిన దివంగత జాకబ్ విగ్రహాన్ని ఆదివారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాకబ్ సింగరేణి ఉద్యోగి గా తన జీవన ప్రయాణం సాగిస్తూ సిపిఐ, ఏఐటియుసి కి అనుబంధం గా ఉన్న ప్రజానాట్యమండలిలో జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. ప్రజల, కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం తన రచనల ద్వారా, పాటల ద్వారా ప్రజా, కార్మిక కళాక్షేత్రంలో సాంస్కృతిక సేనానిగా ఉంటూ సేవలు అందించి పలువురి ప్రశంసలు అందుకున్న జాకబ్ చిరస్మరణీయుడని అన్నారు. ఇప్టా జాతీయ నాయకులు కె.స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీనియర్ జర్నలిస్టులు మాదాసు రాంమూర్తి, మల్లావఝుల వంశీ, కవి, రచయిత బాసూరి సత్యనారాయణ, తారా కల్చరల్ అకాడమీ బాధ్యులు సంకె రాజేశ్, జాకబ్ సోదరి యాంజిలా డెవిస్, సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రేగుంట చంద్రశేఖర్, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోసిక మోహన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీ నారాయణ, జాకబ్ సతీమణి లలితా జాకబ్ తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా కళాకారుడు దయా నర్సింగ్ రచించిన జాకబ్ స్మృతి గీతం సీడి ని చాడ వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆవిష్కరించగా, కవ్వంపల్లి స్వామి ఆ గీతాన్ని ఆలపించారు.

# డాక్టర్ బోదనపు నటరాజ్‌కు గురుజ్యోతి జాతీయ అవార్డు

**సూర్య,రాయికల్**




రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన డా.బోదనపు నటరాజ్ గురుజ్యోతి జాతీయ అవార్డు అందుకున్నాడు.ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో పదమూడు సంవత్సరాలుగా ఉపన్యాసకులుగా పనిచేస్తూ,ఎందరినో ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దుతున్నందుకు గాను, కళారంగంలో ఇరవై నాలుగు సంవత్సరాల అనుభవంతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని,విద్యార్థుల్లో కళా నైపుణ్యాలను పెంపొందిస్తూ,సామాజిక సేవల్లో పాలుపం చుకుంటూ పలు అవార్డులు సొంతం చేసుకుంటున్నాడు నటరాజ్.కాగా ఆయన సేవలను గుర్తించిన గ్లోబల్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు,విజయవాడలో అలంకార్ ఫైవ్ స్టార్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో గురుజ్యోతి జాతీయ అవార్డు 2025ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డాక్టర్ విప్పర్తి ఇసాక్ న్యూటన్ పాండు, ప్రోగ్రాం ఆర్గనైజర్ కాసంశెట్టి కృష్ణ మూర్తి పాల్గొన్నారు.ఈ అవార్డును అందుకున్న నటరాజ్ ను రష్మీధర తేజ కళాశాల యాజ మాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ పీచర వేణు గోపాలరావు, ఉపన్యాసకులు ధనూరి శ్రీనివాస్, అజీజ్,తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారా యణ, హజియా మరియం మరియు తదితర కళాకారులు నటరాజ్‌ను అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- మిత్రున్ని తలచుకొని అన్నదానం**

**సూర్య మెట్‌పల్లి**



మరణించిన మిత్రున్ని గుర్తు చేసుకొని అతనితో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ. మిత్రుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ మిత్రులు దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని మూడు బొమ్మల మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008, 2009 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని పెద్దాపూర్ గ్రామం ఇస్కాన్ టెంపుల్ నిర్వహించుకున్నారు.అదే బ్యాచ్ కు సంబంధించిన వారి మిత్రుడు బొమ్మల శివకుమార్ నాలుగు సంవత్సరాలక్రితం దుబాయ్ లో మరణించగా అతని జ్ఞాపకార్థంగా ఇస్కాన్ టెంపుల్ లో 3 వందల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్దం రఘు, పింజరి హరీశ్, సందిలా మహిపాల్, బొబ్బిలి రాజశేఖర్, అలాల శ్రీరామ్, కొడిచెర్ల మధు, సురకంటి శ్రీకాంత్, పింజరి రఘు, ఆడెపు రవీందర్, పింజరి శివకుమార్, కోటా రాజశేఖర్, దేగం రాజశేఖర్, బాన్సువాడ రాజకుమార్, చెప్యాలా రఘు, బద్దం లావణ్య, బైరి రాణి, నారా ఉమ రాణి పాల్గొన్నారు

# ఆటిజం పిల్లలకు ఆత్మీయ శిక్షణ అవసరం

**- రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న**

**సూర్య జగిత్యాల**



స్వీకార్ అకాడమీ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్ సికింద్రాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ చేతుల మీదుగా ఆటిజం సర్టిఫికే ట్ ను జిల్లాకు చెందిన పి.హెచ్.డి. స్కాలర్ అట్ల స్వప్న ఆదివారం అందుకున్నారు. రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ ఆమోదించిన నిరంతర పునరావాస విద్యా కార్య క్రమంలో భాగంగా ఆటిజం స్పెక్ట్రమ్ రుగ్మతలతో బాధపడుతున్న పిల్లల వ్యూహాలు, నిర్వహణ పై మూడు రోజుల జాతీయ స్థాయి సి.ఆర్.ఈ. కార్యక్రమం స్వీకార్ అకాడమీ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్ సికింద్రాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా పి.హెచ్.డి. స్కాలర్ అట్ల స్వప్న మాట్లాడుతూ సమాజంలో ఆటిజం పిల్లల పట్ల వ్యవహరించే ధోరణి మారాలి, ఆటిజం పిల్లలకు ఆత్మీయ శిక్షణ అవసరం అని అన్నారు. చిన్నపిల్లలో వచ్చే ఆటిజం సమస్యను భూతద్దం లో చూడకుండా దాన్ని పరిష్కరించుకునే దిశలో పనిచేయటం ముఖ్యం అని తల్లిదండ్రులకు పి.హెచ్.డి. స్కాలర్ అట్ల స్వప్న సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీకార్ అకాడమీ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు దండి సబిత, ప్రవీణ, రాథోడ్ విఠల్, పలువురు పునరావాస నిపుణులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర దేవాలయం ఆవరణలో దైవ కార్య క్రమాల కోసం కళ్యాణ మండపం నిర్మాణం కోసం ఆలయ పాలక మండలి సభ్యులు భూమి పూజ చేశారు.ఆలయ అర్చకులు చెరుకు మధు శర్మ మంత్రోచ్ఛరణాల మధ్య భూమి పూజ చేయడం జరిగింది.భక్తుల,గ్రామప్రజల అవసరార్థం రామా లయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల ఆశీర్వచనంతో ఆంజనేయ స్వామి సంకల్పబలంతో ,భక్తుల,దాతల సహాయ సహకారాలతో కమిటీ సభ్యులు,గ్రామ ప్రజల సమక్షంలో భూమి పూజ చేసారు.ఇట్టి పూజ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు,ప్రధాన కార్యదర్శి చల్ల రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బోయిన నరేందర్,కోశాధికారి ఐలేని గంగారెడ్డి కార్యవర్గ సభ్యులు రమపతి రావు కమిటీ సలహాదారులు మోహన్,మోహన్ రెడ్డి,రాజేశ్వర్ రావు,గ్రామపెద్దలు భీమారెడ్డి,గుర్రు మల్లారెడ్డి,యూత్ సభ్యులు భగత్ పటేల్, కమలాకర్, రవికిరణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కాలేయ వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో ఉచితంగా కాలేయ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేయ సమస్యలతో బాధపడుతున్న రోగులకు యశోద ఆసుపత్రి వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఉచిత కాలేయ వైద్య శిబిరంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జగిత్యాల ఐఎంఏ అధ్యక్షులు డా. హేమంత్, డా.నవీన్ పొలవరపు, డా.మన్విత, మాజీ ఏఎంసి ఛైర్మన్ దామోదర్ రావు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

**సూర్య,రాయికల్**



అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు.రాయికల్ పట్టణంతో పాటు,మండలం లోని మూటపెల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వ ర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ సారంగాపూర్ మండలం నగునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పులదండ వేసిన దుండగులను వెంటనే పట్టుకొని, కఠినంగా శిక్షించాలని, అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రాయికల్ అంబేద్కర్ సంఘ నాయకులు గుర్రం రత్నాకర్, చెలిమెల మల్లేశం, లింగం పల్లి రాజేష్,బన్న సంజీవ్,మహమ్మద్ ఇంతియాజ్,ఆకు రాజేందర్,ముటపల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షులు అలువట్ల లక్ష్మణ్,తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి,సభ్యులు బోడ నాగరాజు,చిన్న,నర్సయ్య, శేఖర్, రమేష్, శ్రీకాంత్, వినీత్, రాజకుమార్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆనందభరిత ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేషన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అద్విత ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుక మెటామార్ఫోసిస్ 2024-25 ను ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ కేజీ విద్యార్థులు ప్రైమరీ స్థాయికి చేరిన గొప్ప సందర్భాన్ని ఈ వేడుక గుర్తు చేసింది. ఈ కార్యక్రమం ప్రైమరీ విద్యార్థుల హృదయపూర్వక స్వాగతంతో ప్రారంభమైంది, వారు ఆత్మవిశ్వాసంతో, ఉత్సాహంతో కమ్పేరింగ్ బాధ్యత లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణ ప్రైమరీ విద్యార్థుల హులాహూప్ నృత్య ప్రదర్శన, అది ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ అడేపు శైలజ, ప్రఖ్యాత జనరల్ సర్జన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ విద్య యొక్క బలమైన పునాది యొక్క ప్రాముఖ్యతను ఉద్బోధిస్తూ, స్ఫూర్తిదాయ కమైన మాటలు చెప్పారు. పాఠశాల డైరెక్టర్ అనుదీప్ సోగని మాట్లాడుతూ విద్యార్థుల విజయాన్ని ప్రశంసిస్తూ, తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రిన్సి పాల్ మాధురి శ్వేత తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రేరణనిచ్చే సందేశాన్ని అందించారు, సమగ్ర విద్యకు స్కూల్ కట్టుబడి ఉందని వివరించారు. కార్యక్రమాన్ని మరింత ఉత్సాహపూరితం చేసినవి విద్యార్థుల శక్తివంతమైన నృత్య ప్రదర్శనలు. అనంతరం సీనియర్ కేజీ విద్యార్థుల గ్రేస్‌ఫుల్ ర్యాంప్ వాక్ జరిగింది, ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. అత్యంత ఆసక్తికరమైన క్షణం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానం కాగా, చివరిగా గ్రాడ్ హ్యాట్ టాస్ తో వేడుక మరింత జ్ఞాపకార్థమైంది, ఇది విద్యార్థుల కొత్త విద్యా ప్రయాణాన్ని సూచించింది.ఈ వేడుక అంతటినీ ప్రీ-ప్రైమరీ అధ్యాపకులు టీమ్, డాన్స్ & ఆర్ట్ డిపార్ట్‌మెంట్, PET డిపార్ట్‌మెంట్ సమన్వయంతో నిర్వహించారు.

# అనుమతులు ఒకవైపు... అభ్యంతరాలు మరోవైపు...

**సూర్య పాలకుర్తి**

మండలంలోని కన్నాల దర్గా గుట్ట సర్వే నంబర్ 399లో జరుగుతున్న గ్రావెల్ తరలింపు వ్యవహారం చర్చనీ అంశంగా మారింది. నిబంధనలకు అనుగుణంగా అటు మైనింగ్ అధికారులు ఇటు రెవెన్యూ అధికారులు గ్రావెల్ తరలింపు పర్మిషన్లు గ్రామానికి చెందిన రెండు గ్రూపులకు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా గత రెండు నెలల నుంచి ఒక గ్రూప్ అధికారికంగా గ్రావెల్ తరలింపు సాగిస్తుండగా తాజాగా మరో గ్రూప్ అనుమతులు పొందింది. ఇటీవల కొత్తగా అనుమతి పొందిన వారుమట్టి తరలింపు చేపట్టగా అభ్యంతరాలు వ్యక్తం కావడంతో పనులు నిలిచిపోయాయి. గ్రామానికి చెందిన ఒక వర్గం వారు  సర్వే నంబర్ 399 లో తమ ప్రార్థన మందిరం ఉందని ఇక్కడ ఎలాంటి



తవ్వకాలు చేయకూడదని ఈ ప్రాంతం పైన వారసత్వంగా తమకు హక్కులు ఉన్నాయంటూ కొత్త వాదనను తీసుకొచ్చారు .ఈ వ్యవహారం ఇప్పుడు గ్రామంలో చర్చిని అంశంగా మారింది. అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న వర్గం వారు రెండు గ్రూపులుగా విడిపోవడంతో సదర్ వర్గానికి చెందిన నాయకుల మధ్య ఆధిపత్య పోరు ఏర్పడింది. తమ ఉనికి కొరకు పోటీ పడుతుండడంతో వ్యవహారం ఆసక్తిగా మారింది. గ్రావెల్ తరలింపు తాత్కాలికంగా నిలిచిపోయింది. గ్రావెల్ తరలింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న వర్గం వారు ఇటీవల తాసిల్దార్‌ను కలిసి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.దీంతో తాసిల్దారు పనులను నిలిపివేయాలని ఆదేశిస్తూ సమస్య పరిష్కారాన్ని సర్దుబాటు చేసుకోవాలని గ్రావెల్ తరలింపు వర్గాలకు సూచించింది. అయితే మొదట్లో వేళ్ళ మీద లెక్కపెట్టే అంతా మంది మాత్రమే ముందుకు రాగా తాజాగా సుమారు 100 మంది వరకు తయారు కావడంతో సమస్య జటిలంగా మారింది. గ్రావెల్ తరలింపుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న వారిలో సమన్వయం కొరవడి రెండు వర్గాలుగా విడిపోవడం జరిగిందని గ్రామంలో అందరి నోట వినబడుతుంది.

# శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

## మానకొండూరు ఎమ్మెల్యే డా.సత్యనారాయణ

**సూర్య-మానకొండూర్**

విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు. మానకొండూరులోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల వార్షికోత్సవం వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ లవిన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి డా. కవ్వంపల్లి అనురాధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ లవిన నాతో కలిసి వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు, నృత్యాలు అతిథులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి



తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఏకగ్రతతో కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థానాలకు చేరవచ్చు అన్నారు విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతి పరీక్షలో రాష్ట్రస్థాయిలో పాఠశాలకు ఉత్తమ ర్యాంక్ వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు.చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాలలో ఏ సమస్యలు ఉన్నప్పటికీ తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. ఉపాధ్యాయులతో పాటు సిబ్బందిని ఎమ్మెల్యే సత్యనారాయణ డాక్టర్ అనురాధ వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. స్పెషల్ ఆఫీసర్ కృష్ణమోహన్, మండల విద్యాధికారి మధుసూదనాచారి, ఆర్.సి.ఓ అంజలి, డి.సి.ఓ. డా. సరిత,మండల నాయకులు ఎర్రళ్ల కవిత, తాళ్లపల్లి సంపత్ గౌడ్ మడుపు ప్రేమ్ కుమార్, బండి మల్లేశం గౌడ్,పులి కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,బుర్ర శ్రీధర్, ఎరవేణి రామాంజనేయులు, తాళ్లపల్లి నరేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వైశ్య సేవా కేంద్రం అన్ని ఆర్యవైశ్య సోదర సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు యశోద హాస్పిటల్స్, మలక్పేట హైదరాబాద్ వారి ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన తో 300 మందికి పైగా అనేక రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లను కలిసి టెస్టు చేయించు కోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు వైశ్య సేవ కేంద్రం మాజీ అధ్యక్షులు కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ, వైశ్య సేవా కేంద్ర అధ్యక్షులు చిదర సురేష్ ప్రారంభోత్సవం చేసి మాట్లాడుతూ అన్ని సంఘాల జిల్లా మరియు పట్టణ సంఘాల వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం చాలా ఆనందంగా ఉందని 300 పైగా మంది టెస్టింగ్స్ చేయించుకున్నారని సామాజిక సేవలో తమ వైశ్య సంఘాలు



ఎల్లప్పుడూ ముందుంటాయని తెలియజేస్తూ యశోద హాస్పిటల్స్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. యశోద హాస్పిటల్స్ మలక్పేట మార్కెటింగ్ మేనేజర్ స్వాగత్ & జనరల్ మేనేజర్ చిదుర శ్రీనివాస్ మాట్లాడుతూ కార్డియాలజీ గైనకాలజీ పీడియాట్రిక్స్ ఆర్తో రేడియాలజీ జనరల్ ఫిజీషియన్‌కు సంబంధించిన డాక్టర్లు అందరు కూడా విచ్చేసి ఈసీజీటు డికో బ్లడ్ ప్రెషర్ రాండం బ్లడ్ షుగర్ అల్ట్రా సౌండ్ సి బి పి లాంటి టెస్టులు ఉచితంగా నిర్వహించిన డాక్టర్లు డాక్టర్ మజీద్ డాక్టర్ శిల్పారెడ్డి డాక్టర్ ప్రజ్ఞా రెడ్డి డాక్టర్ నరేష్ డాక్టర్ గణేష్ డాక్టర్ ప్రతిభ డాక్టర్ శ్వేత డాక్టర్ ఉమాదేవిలను అభినందించారు. ఈనాటి కార్యక్రమంలో వైశ్య సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్ కోశాధికారి ముస్తాల రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు చకిలం స్వప్న, జిల్లా ఆర్యవైశ్య సేవాదళ్ అధ్యక్షులు మరియు శాతవాహన  వాసవి క్లబ్ అధ్యక్షులు ఎలగందుల మునిందర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగనూరు రాజేందర్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దిడిగే సాయి కృష్ణ, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయి కృష్ణ వైశ్య సేవా కేంద్రం డైరెక్టర్లు ఎలుగురు రవి పల్లెల శ్రీనివాస్ నలుమాచు చంద్రశేఖర్, రామిడి శ్రీధర్, పోకల లక్ష్మీనారా యణ, బొల్లం శ్రీనివాస్, గౌరిశెట్టి సుమన్, మాటూరి మల్లేశం, నార్ల శ్రీనివాస్ స్వస్తిక్ రావి కంటి కృష్ణ కిషోర్ పాల్గొన్నారు. అనంతరం వైద్యులని వైశ్య సేవా కేంద్రం పాలక వర్గం సన్మానించారు.

# రక్తదానం చేసిన యువకుడు

**సూర్య మల్యాల**

గొల్లపల్లి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన జెట్టి గంగయ్య గుండె ఆపరేషన్ కోసం కరీంనగర్లో ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి ఆపరేషన్ కోసం బి పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్ కుటుంబ



సభ్యులకు చెప్పడంతో వారు మల్యాల మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు సంప్రదించంతో మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మునిగంటి గంగాధర్‌తో రక్తదానం చేయించినట్టు  దూడం రామాంజనేయులు తెలిపారు.

# సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు

**- మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఖండే పోషం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిదిలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణంకు రూ.10 లక్షలు, రామగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబుకు రామగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఖండే పోచం కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు ఎల్లవేళలా సహకరిస్తారని తెలిపారు. అదే విధంగా నిధుల మంజూరుకు సహకరించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టి.తిరుపతి యాదవ్, రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్నకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మల్యాల**



మల్యాల మండలం బల్వంతపూర్  గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2006-2007 బ్యాచ్  పదో తరగతి పూర్వవిద్యార్థులఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు వారు చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓగులాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో ఆదివారం ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మెగా మల్టి స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో రోగులకు బిపి షుగర్ చెవి ముక్కు గొంతు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రజిత, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్, ఇఎన్ టీ వైద్యులు డాక్టర్ శ్రావణ్ కుమార్, దంత వైద్యులు డాక్టర్ రాజశేఖర్, నేత్ర వైద్యులు డాక్టర్ మృదుల రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన పాతగూడూర్ విద్యార్థినులు

**సూర్య ఎండపల్లి**




పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ కరాటే కుంగ్ ఫు పోటీల్లో ఆల్ స్టైల్ ఓపెన్ టు అల్ స్టైల్ జాతీయస్థాయి 14 సంవత్సరాల కాటస్ విభాగంలో మండలంలోని పాత గుడూరు గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన సిహెచ్ సంజన వై రేఖ, సిహెచ్ వైష్ణవిలు ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ పథకాలు సాధించారు. నేషనల్ లెవెల్ కరాటే కుంగ్ ఫు పోటీలో ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినులను మాస్టర్ ఆరెల్లి చిరంజీవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పడాల శ్యామ్(35) వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండగా శ్యామ్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆది వారం రుద్రంగి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన శ్యామ్ కు మెరుగైన వైద్య చికిత్స అందించాలనే ఉద్దేశ్యంతో బోల్లి కుమార్, మారం గోపి అందించిన 16వేల రూపాయలను శ్యామ్ కుటుంబ సభ్యులకు ఎన్నారై లతో కలిసి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అంద జేశారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దువ్వాక గంగాధర్, గడ్డం స్వామి, రెడ్డి, శ్రీధర్, లింగం, రామకృష్ణ, శంకర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.